REGD: NO. H 18 విడిప్రతి 0–20పై. 10–12–65 శుక్రవారం

# జమీన్‌రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 49

## విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ
### శ్రీ సంజీవరెడ్డి రాజీనామా వదంతి

నాల్గవ ఉక్కు ఫ్యాక్టరీ ఎక్కడ స్థాపించాలనే విషయాన్ని కేంద్రమంత్రివర్గం మళ్ళీ వాయిదావేసింది. దీన్నిబట్టి విశాఖపట్టణానికి యిది రాబోదనే అనుమానాలు కలుగుతున్నాయి. టి. టి. కె. గారు మనకు అన్నిటికీ అడ్డుపడుతున్నారనే అభిప్రాయంకూడావుంది. విశాఖకు ఉక్కు ఫ్యాక్టరీ రాకుంటే ఆ శాఖకు ఆధ్వర్యం వహించే శ్రీ నీలం సంజీవరెడ్డిగారు రాజీనామా యిస్తారనే వదంతులు హైదరాబాదు రాజకీయవర్గాలలో వినిపించింది. ఆంధ్రకు కేంద్రం అన్యాయం చేస్తుందా? సంజీవరెడ్డిగారు అంత త్యాగం చేయవలసి వస్తుందా? చూడాలి.

# ఛేర్మెన్ చంద్రశేఖరరెడ్డి తిరుగుబాటు–జిల్లారాజకీయవర్గాలకు పిడుగుపాటు!

## జిల్లాలో కనివిని ఎరుగని అసాధారణ రాజకీయ సంచలనం

## ఎల్లెడలా సంభ్రమాశ్చర్యాలు–సంతోష సంరంభాలు–విషాద నిర్వేదాలు

( మా రాజకీయ పరిశీలకుడు )

జిల్లాపరిషత్తుఛేర్మెన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి తిరుగుబాటు జిల్లా రాజకీయాలలో పిడుగుపడ్డట్లయింది. ఇంత సంచలనాన్ని, కల్లోలాన్ని కల్గించినవార్త జిల్లాలో ఇంతవరకు లేదంటే అతిశయోక్తి కాదు. ఈ వార్త విన్న వారిలో కొందరు సంభ్రమాశ్చర్యాలతో చకితులయ్యారు; కొందరు సంతోషాంతరంగడోలితులయ్యారు; మరికొందరు విచారంతో, నిర్వేదంతో నిశ్చేష్టితులయ్యారు. కొందరు నమ్మారు, కొందరు కల అన్నారు. కొందరు అసంభవం అని బల్లగుద్దారు, కొందరు అనుమానంతో వూరుకున్నారు. కడకు కల కావలసిన విషయం, అక్షరాలా నిజమైకూర్చుంది.

ఈ అనూహిత అసాధారణ పరిణామానికి సామ్యం జిల్లా రాజకీయాలలో దొరకదు. రాష్ట్రరంగంలో శ్రీ నీలం సంజీవరెడ్డి-స్వర్గీయ అల్లూరు సత్యనారాయణరాజుగారల విడబాటొక్కటే దీనికి పోలిక అవుతుంది. శ్రీ చంద్రశేఖరరెడ్డి రాజకీయ చతురత, ఘటనాఘటన సమర్థత, సాహసోపేతమైన నిర్ణయం, ధైర్యవంతమైన



దృష్టిని ఆకర్షించింది; కొంత సంచలనం కలిగించింది. ఇప్పుడు చంద్రశేఖరరెడ్డిగారి తిరుగుబాటుమాత్రం అనూహితమైన, అసాధారణమైన సంచలనాన్ని, కల్లోలాన్ని కల్గించింది. చంద్రశేఖరరెడ్డి ఆ వర్గంలో ముఖ్యుడుకావడం, జిల్లాలో అధికారానికి అలంబనమైన జిల్లాపరిషత్తు అధిపతిగావడం ఈ విశేష సంచలనానికి కారణం. బాలకాలంప్రభృతి ప్రారంభమైన పి. సి. వర్గ వ్యతిరేకోద్యమం చంద్రశేఖరరెడ్డిగారి చేరికతో పతాకస్థాయినందుకుంది, పరాకాష్ఠనొందింది.

చంద్రశేఖరరెడ్డి ఆ వర్గంనుండి విడివడడం ఆశ్చర్యకరమైన సంఘటన అయితే; ఆ పరిణామం సంభవించినతీరు విస్మయకరంగా, చకితంగావున్నది. చంద్రశేఖరరెడ్డిగారిలో కలుగుతున్న మార్పులను స్థూలంగా గమనిస్తున్నవారికికూడా, ఆకస్మికంగా సంభవించిన ఈతెగతెంపు తిక

అడ్డు ప్రయత్నాలకు అస్కారంలేకుండా జరిగిపోయింది. నిన్నటివిషయం నేడు కల అయినట్లుగా సంభవిల్లింది. గొప్పరాజకీయతంత్రంగా సాగిపోయింది.

ఇదైనా ఎటువంటి సమయంలో జరిగిందంటారు? ఆనం సంజీవరెడ్డిగారు పూర్వోశేరు; హైదరాబాదునుండి మరురోజు వస్తున్నారు. మంత్రి శ్రీ పి. సి. జిల్లా పరిషత్తు సమావేశంలో పాల్గొనుటకు నెల్లూరు చేరుతున్నారు. జి. ప. సమావేశం ప్రారంభమైంది. పి. సి., సంజీవరెడ్డిగారలు నెల్లూరులో దిగేటప్పటికి ఛేర్మెన్‌మార్పు తెలిసింది; చంద్రశేఖరరెడ్డి అదృశ్యమైనాడు; కోరం లేక జి. ప. సమావేశం వాయిదాపడింది. ఎంత వ్యూహంతో, ఎంత కట్టుదిట్టంగా జరిగిపోయిందో చూడండి! ఇంత ఆకస్మిక పరిణామాన్ని ఎవరు వూహిస్తారు? ఇది విన్న యితరులే కొయ్యబారారు; తత్సంబంధీకులు నిశ్చేష్టులు కావడంలో ఆశ్చర్యం

## నూతన పరిణామాలకు ముఖ్యమంత్రి ఆశీర్వాదం?

నడక కూడా అనితరసాధ్యమైనవి. ఇదికూడా నీలం సంజీవరెడ్డితో—కొంత పరిమితరంగంలోనేననుకోండి—దీటైనది. చంద్రశేఖరరెడ్డి చరిత్ర సృష్టించాడు; చిన్నవయస్సులో రాజకీయ చదరంగంలో తనకుతానేసాటి అని రుజువుచేసుకున్నాడు.

గతవారం చివరిక్షణంలో అందిన ఈ వార్తను 'జమీన్‌రైతు' నాలుగే నాలుగు

## సంజీవరెడ్డి నిరాశయం

అక్షరాలతో ప్రకటించింది. అది మనోవేగంతో టవునంతా అలముకున్నది; పల్లెలకు వ్యాపించింది; ఆంధ్రరాజధానికి చేరింది. దాంతో దిక్కుతోచనిస్థితి యేర్పడింది. అంతా అయోమయంగా, అస్తవ్యస్తంగా కనబడింది. ధృవపరచుకోడానికి రాజకీయ వర్గాలేవీ అందుబాటులోలేవు. కడకు 'జమీన్‌రైతు' ప్రకటించింది కాబట్టి నిజంగా వుండితీరాలనుకున్నారు. ఇలా చెప్పడం 'జమీన్‌రైతు' ఆధిక్యతను చాటుకోడానికికాదు; ఆ వార్త ప్రజలలో కల్గించిన తహతహను వూహించుకునేట్టు చేయడానికే.

జిల్లాలో శ్రీ పి. సి. వర్గానికి ఎదురుతిరిగినవారు ఇంతకుమును లేకపోలేదు. పి. సి. మారిన సందర్భాలూ లేకపోలేదు. ఆ సంఘటనలు, సన్నివేశాలేవీ సంచలనాన్ని కల్గించలేదు. బి. సి. కొండయ్యగారు పి. సి. వర్గ వ్యతిరేకి. అది అందరికీ తెలిసినసత్యం. అందువల్ల దానికి ప్రాధాన్యతలేదు. కాని వేమారెడ్డి వెంకురెడ్డిగారు ఆనంవారి రాజకీయప్రతిష్ఠ పణంగా వొడ్డటి గెల్పిన శాసనసభ్యులు. వారు ఆనంవారికి వ్యతిరేకులుగా మారినప్పుడు సహజంగా ఆసక్తి కలుగవలసింది. కాని అంతగా అనుకున్నవారులేరు. పి. సి. కి 'అన్న'అయిన సిద్దయ్యనాయుడు మారమైనప్పుడు అదొక ముఖ్యపరిణామచిహ్నంగా గుర్తించడం జరిగిందికాని, విశేషంగా ప్రాధాన్యం వహించలేదు. శ్రీ చెంచురామానాయుడుగారి మంత్రిత్వం జిల్లా రాజకీయాల భవిష్యత్ సూచకంగా అందరి

మక కల్గించింది. ఇది ఒక పెద్ద 'కూప్'గా జరిగిపోయింది. బయటకు పొక్కకుండా, రెండోవాడికి తెలియకుండా, ఆలోచనలకు

ఏమి వుంటుంది?

ఇంతకూ చంద్రశేఖరరెడ్డి ఇంత పెద్ద

—8వ 7-వ పేజీలో

నిర్మల

కాఫీపొడి

వక్కపొడి

సేవించండి

ఆనందించండి

నిర్మల కాఫీవర్క్సు
ట్రంకురోడ్డు – నెల్లూరు.
ఫోన్: 280.

రోజంతా వుత్సాహముగా వుండుటకు

ఆరోగ్యలేహ్యము

(Registered)

మీరు ప్రతిదినము రాత్రి కొలది 'ఆరోగ్యలేహ్యము'ను సేవించిన ప్రొద్దుననే ఒక్కసారి సాఫీగా మలమును విసర్జింపజేయును. మలబద్ధకము, అతిఉష్ణము, పాలుమాలికను పోగొట్టి శరీరమునందు వుత్సాహమును కలుగజేయును. రక్తశుద్ధి - రక్తవృద్ధిపరచును. మెదడును, దేహమును బలపరచి ఆరోగ్యముగానుంచును. అజీర్ణము, కాలకడుపునొప్పి, కీళ్లనొప్పులను నివారించును. రుచి, సువాసన కలిగియుండును.

ప్రతి యింట నుండదగిన దివ్యౌషధము.

పెద్దడబ్బి రూ. 2–00. శాంపిల్‌డబ్బి 0–40 పైసలు

అన్ని మందులషాపులలో దొరకును.

బాబిలాల్ ఫార్మసి, సుబేదారుపేట–నెల్లూరు

# మన సమస్యల పరిష్కారం

## తాష్కెంట్‌లో కాదు, వాషింగ్టన్‌లో కాదు

పాకిస్తాన్‌తో యిప్పటికైనా మనం సఖ్యంతో వుంటే మంచిదిగదా, లేకుంటే యిద్దరినీ చైనా మింగివేస్తుందిసుమా!- అని కొందరు మనలను భయపెడుతున్నారు. పాకిస్తాన్ - చైనాసీమలు మన ఇరుగు పొరుగు సీమలుగదా, రెంటితోనూ మనము మైత్రితో వుండడం మంచిదిగాని వాటిమీద కత్తిగట్టి వాటిని క్రిందుమీదు చేస్తామని భావించడం సబబా అని కొందరు హితబోధచేస్తున్నారు. తూర్పు పాకిస్తాన్‌లో భారత-పాక్ సమాఖ్యకు అనుకూలమైన వాతావరణం వున్నదిగనక ఆ ప్రాతిపదికపై ఈ రెండుదేశాలను కలిపివేస్తే ఎంతబాగుంటుందో గమనించండి- అని మరికొందరు సెలవిస్తున్నారు. వీరంతా- ఈ మన హితైషులందరు-వందితులు, మహావందితులు.

ఐతే మన అనుభవమేమిటి? డిసెంబర్ 4 వ లాహోర్‌నగరంలో ప్రసంగిస్తూ అయూబ్‌ఖాన్ ఏమంటున్నాడు? ఇండియా యుద్ధోన్మాదాన్ని కలిగిస్తున్నదట; తన ప్రయత్నమంతా, సంకల్పమంతా శాంతికోసమేనట. పాక్ - భారత సీమలు పోరాడితే వుభయులకూ ఎంతో నష్టంవస్తుందని తానెంత నచ్చచెప్పినా భారతనాయకులు పెడచెవిని పెట్టినారట. ఇతడిమాటలన్నీ మాయమాటలని వేరుగా చెప్పవలెనా?

కార్గిల్‌లో మనలను మోసపుచ్చి, కచ్‌లో మోహరించినాడు. అక్కడ ఎదురుదెబ్బతిని, 'దొంగ'లనుపంపి ఆ తర్వాత కాశ్మీర్‌పై దాడిచేసినాడు. పోరాటంలో గింగిరాలు తిరిగి క్రిందపడి, అమెరికా-రష్యాల వద్దావంతో ఐరాసద్వారా కాల్పుల విరమణ సహకారంతో యుద్ధవిరమణ తెచ్చుకున్నాడు. అది లగాయతు విరమణమార్గాన్ని 1200 సార్లకుపైగా వుల్లంఘించినాడు. ఇదేమన్యాయమని అమెరికాగాని, రష్యాగాని బహిరంగంగా ప్రశ్నించరు. అంతరంగికంగా జరిగే సంగతులేమిటో మనకు తెలియవు.



మళ్లీ వివాదాస్పదుడవుతూ, 'కరెంట్' చేత నిరసించబడుతూ 'బ్లిట్జ్' చేత ఆమోదింపబడుతూన్న కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కె.

మనకు తెలిసిందొక్కటే. ఈ పాకిస్తాన్‌అనేది మనకు పక్కలో బల్లెం. అంతేగాక మన ప్రధాని అమెరికానుండివచ్చిన ప్రతినిధులకు (ఆ సీమలోని 'లోక్‌సభ' పంపిన బృందమిది) తెలియజేసినట్లుగా పాక్ - చైనాసీమల కుట్రజరుగుతున్నది- మన సరిహద్దులందు ఈ దుష్టశక్తుల చర్యలు మనకు అమితమైన సంకటాన్ని కలిగిస్తున్నవి.

ఈ సమయంలో మన కర్తవ్యమేమిటి? మన శత్రుమూకలను తరిమికొట్టడమే. మనశక్తి-మనధాటి తమకు తెలిసివచ్చిన తర్వాత, మనకూ వారికీ రాజీ సాధ్యమవుతుంది. శక్తిని మనం ఆరాధించవలెను. శక్తిపూజ మనకు సర్వసాధారణమై పోవలెను.

మనశక్తినిపెంచే నాయకులు మనకవసరం. అంతే. ఒకటేమాట. రెండవమాటతో మనకు పనిలేదు.

* * *

ఈ సమయంలో మన సమస్యలు తాష్కెంట్‌లో పరిష్కారమవుతవా లేక వాషింగ్టన్‌లో పరిష్కారమవుతవా అని మనలోమనం వాదులాడుకోవడం బుద్ధిలేని పని.

ఆ నగరాలకు మన ప్రధాని వెళ్ళేలోపలనే భావిష్యద్దర్శనం జరిగేటట్లున్నది. మన సరిహద్దులే మన భావికార్యక్రమాన్ని, మన లోకోద్ధారకులవైఖరిని నిర్ణయించబోతున్నవి.

## హారం.. హారం...

దేశ భ్రమ్మరి

- ★ మనశక్తి, మనధాటి తమకు తెలిసినతర్వాతే మనకూ వారికీ రాజీ
- ★ సరిహద్దులే మన కార్యక్రమాన్ని లోకోద్ధారకుల వైఖరిని నిర్ణయిస్తవి
- ★ 18ఏళ్లుగా రష్యానీతిలో మార్పులేదు -19 వ సంవత్సరంలో మార్పు!
- ★ కాశీ విశ్వవిద్యాలయ వ్యవహారం

చైనాచర్యలు ప్రమాదకరంగా వున్నవని తెలుసుకున్న అమెరికన్లు వచ్చే సంవత్సరం ఒకకోటి ఇరవైలక్షల టన్నుల ఆహారధాన్యాలను పంపిస్తారు. ఇంకా పరిస్థితి విషమిస్తే బ్రిటిష్‌వారితోసహా అమెరికన్లు యిక్కడకు వద్దన్నా వస్తారు. మనకోసంరారు, తమకోసంరారు. వారిని రావ

—తరువాయి 8-వ పేజీలో

## లోకసంచారి

### తిక్కశంకరాయ అయిన ఈ నియంత ద్వారా ఫ్రెంచిచక్రవర్తి కోర్కె ఫలిస్తుందా?

చైనా ఉత్తర వియత్నాంలోకి కొత్తగా యుద్ధసామగ్రిని పెద్దయెత్తున పంపినట్లు తెలుస్తున్నది. ఇది నిజమైతే అమెరికా యుద్ధయత్నం మరింత ఎక్కువవుతుంది! ఇందులో రష్యన్ల ద్వారా నిర్మాణమైన యుద్ధస్థావరాలమీద, మరికొన్నింటిమీద (లోగా కొన్నింటిమీద బాంబులు పడినవి) అగ్గి వానకురిస్తే, రష్యా కూడా మరింత బహిరంగంగా వియత్నాంయుద్ధంలో ప్రవేశించి, అమెరికాతో ఢీకొంటే, చైనా మహదానందాన్ని పొందుతుంది.



ఫ్రెంచి నియంత డీగాల్

ఐతే, ఒక గొప్పదోత్యంప్రకారం అమెరికా-రష్యాలు క్రమేపీ ఒకదానికొకటి సమీపంగా వస్తవిగాని పెద్దసంఘర్షణకు దిగవు.

గతవారం మాస్కోవెళ్లివచ్చిన బ్రిటిష్ మంత్రి మైకెల్‌స్టివార్ట్ శాంతి రాయబారం తాత్కాలికంగా విఫలమైనా, అమెరికా మరికొన్ని రాజీమార్గాలను వెతికి వియత్నాంలో కడకు రాజీపడుతుందిగాని, చైనా భావించినట్లుగా, రష్యాతో ఢీకొనదు- ఇట్లావుంది యిప్పటిధోరణి.

* * *

డీగాల్ మళ్లీ ఫ్రెంచిరాజ్యానికి అధినేత కాగలడనే తోస్తుంది. ఎన్నికలలో ఆరిత్నైదనే ప్రజలు అత్యధిక సంఖ్యలో నెగ్గించబోతారట.

నెగ్గి-ఈ నియంత చేయదలచినదేమిటి? తూర్పు-పడమటి యూరపుసీమల నన్నిటిని దగ్గరకు చేర్చి, అవిభంగా పునర్నిర్మాణ

—తరువాయి 11-వ పేజీలో


# మెట్రిక్ పద్ధతిలో ఆలోచించండి

ఒక ఆర్ = 10 మీటర్లు X 10 మీటర్లు




ఒకటవ అక్టోబరు, 1965 నుండి భూమిని సర్వే చేయడానికి, కొలవడానికి మెట్రిక్ కొలతలు

1వ అక్టోబరునుండి భూ వ్యాపార విషయంలో మెట్రిక్ కొలమానములే న్యాయ బద్ధమైనవిగా ఉంటాయి. కాబట్టి భూమిని కొలవడానికి ఎకరములు, చదరపు గజాలు కాక అర్లను, హెక్టార్లను ఉపయోగించండి.

| | | |
|---|---|---|
| హెక్టార్ | = | 2.47 ఎకరములు |
| ఆర్ | = | 119.60 చ॥ గజములు |
| చ॥ మీటరు | = | 1.20 చ॥ గజములు |

వ్యాపార విషయాలలో భూమియొక్క పొడవును, వైశాల్యాన్ని వాల్యూమును, బరువును కొలవడానికి మెట్రిక్ పద్ధతి మాత్రమే ఇప్పుడు న్యాయబద్ధమైన పద్ధతి.

మెట్రిక్ విధానంలో ఆలోచించండి. మీకూ, దేశానికి సహాయపడండి.

మెట్రిక్ తూకములు, కొలమానములు మాత్రమే యిప్పుడు న్యాయబద్ధమైనవి

DA-65/338

